మల్యాల: పోతారంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న డీఏవో వాణి సారంగాపూర్: బీర్‌పూర్ మండలం కోమన్‌పల్లిలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి మెట్‌పల్లి రూరల్: ఆత్మనగర్‌లో..

నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి

- జిల్లా వ్యవసాయాధికారి వాణి
- జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సులు

మల్యాల/మల్లాపూర్/సారంగాపూర్/ కోరుట్ల రూరల్/ ధర్మపురి/ రాయికల్/ మెట్‌పల్లి రూరల్/ ఇబ్రహీంపట్నం, మే 27: రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి వాణి సూచించారు. మల్యాల మండలం పోతారం గ్రామంలో సోమవారం రైతులకు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వాణి మాట్లాడుతూ, కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అలాగే, మండలంలోని గొల్లపల్లె, రాంపూర్, ఓబులాపూర్, రాజారాం, తక్కళ్లపల్లి, బల్వంతాపూర్ గ్రామాల్లో ఏఈవోలు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్, ఏఈవోలు కారుణ్యకుమార్, మంజుల, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు. మల్లాపూర్ మండలం చిట్టాపూర్, గొర్రెపల్లి, దాంరాజ్‌పల్లి, మొగిలిపేట గ్రామాల్లో ఏడీఏ లావణ్య రైతులకు విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ, విత్తనాల సంచిపై కంపెనీ పేరు, బ్యాచ్ నంబర్, తేదీ తదితర వివరాలు చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవోలు గజానంద్, సాయిప్రియ, అనిల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు. బీర్‌పూర్ మండలం మంగెళ, కమ్మునూర్, కోమన్‌పల్లి, బీర్‌పూర్ గ్రామాల్లో విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఏవో అనూష, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం బట్టపల్లి, పోతారం గ్రామాల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ రామారావు, ఏఈవో వెంకటేశ్, కార్యదర్శి మహేశ్, రైతులు పాల్గొన్నారు. కోరుట్ల మండలం సంగెం, అయిలాపూర్, జోగిన్‌పల్లి, గుమ్లాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో ఏవో నాగమణి, ఏఈవోలు నరేశ్, రాఘవేంద్ర, మమత, సంధ్య, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్, నేరెళ్ల, దొంతాపూర్ గ్రామాల్లో ఏఈవోలు మౌనిక, సమత, ధరణి, గంగలక్ష్మి పాల్గొన్నారు. రాయికల్ మండలం ఇటిక్యాల, రామారావు పల్లె, కుమ్మరిపల్లె, మహితాపూర్, అల్లీపూర్, కుర్మపల్లె, ఆలూర్, రాజానగర్ గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి ముక్తేశ్వర్, ఏఈవోలు పద్మావతి, రాజేశ్, మత్తయి, సృజన, రైతులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం జగ్గసాగర్, ఆత్మనగర్, పెద్దాపూర్ గ్రామాల్లో రైతులకు ఏఈవోలు భూమేశ్, రాజు, పంచాయతీ కార్యదర్శి వినీత అవగాహన కల్పించారు. ఇబ్రహీంపట్నం మండలం కేశవపూర్, కోజన్‌కొత్తూర్, మూలరాంపూర్, డబ్బ, కోమటికొండాపూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాల్లో ఏవో దీపిక, ఏఈవోలు నరేశ్, రవళి, శ్యామ్‌కుమార్, హరీశ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మేడిపల్లి, మే 27: దమ్మన్నపేట గ్రామంలో ఆలకుంట ఎల్లయ్య, వేముల గంగయ్య, అల్లెపు లక్ష్మణ్, జాదవ్ పండరి, బొమ్మెర బుచ్చమ్మ, దండుగల లస్మవ్వ, యార్వ గంగరాములు ఇండ్లు ఈదురుగాలులతో కూడిన వర్షానికి పూర్తిగా దెబ్బతిని నిరాశ్రయులయ్యారు. కాగా, వారిని ఆదివారం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సోమవారం బాధితులకు నిత్యావసర సరుకులతో పాటు 25 కిలోల చొప్పున బియ్యం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు ఏనుగు రాఘవ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అయిత మోహన్, ఎండీ షమీ, గాజుల శశికుమార్, కథలాపూర్ నిశాంత్, సుమన్, గాజుల లక్ష్మణ్, దుర్గప్రసాద్, గణేశ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: విత్తనాల దుకాణంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయ , పోలీస్ అధికారులు ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో..

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

మల్లాపూర్/మెట్‌పల్లి/ ఇబ్రహీంపట్నం/ కొడిమ్యాల/ సారంగాపూర్/కోరుట్ల/ మల్యాల, మే 27: జిల్లాలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో సోమవారం పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి తనిఖీలు చేపట్టారు. ఎరువులు, విత్తనాల నిల్వలు, రికార్డులను పరిశీలించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. మల్లాపూర్ మండల కేంద్రంలో ఏఎస్ఐ లచ్చయ్య, ఏఈవో గజానంద్, సిబ్బంది పాల్గొన్నారు. ధర్మపురిలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్‌కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఏవో షాహిద్ అలీ, ఎస్ఐ చిరంజీవి తనిఖీలు చేపట్టారు. ఇబ్రహీంపట్నంలో ఏవో దీపిక, ఏఎస్ఐ జమీల్, ఏఈవో నరేశ్, పోలీసులు పాల్గొన్నారు. కొడిమ్యాల, నల్లగొండ, పూడూర్, దమ్మయ్యపేట, నాచుపల్లి, అప్పారావుపేట గ్రామాల్లో ఏవో పర్లపల్లి జ్యోతి, ఎస్ఐ సందీప్, ఏఈవోలు మంజుల, గ్రీష్మ, మాదన్, రైతులు పాల్గొన్నారు. బీర్‌పూర్ మండలం బీర్‌పూర్, నర్సింహులపల్లి, కొల్వాయి గ్రామాల్లో ఏవో అనూష, జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీఖాన్, ఏఎస్ఐ గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలో టాస్క్‌ఫోర్స్ సీఐ సురేశ్‌బాబు, మండల వ్యవసాయాధికారి నాగమణి పాల్గొన్నారు. మల్యాల మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సీఐ నీలం రవి, ఎస్ఐ అబ్దుల్ రహీం, మండల వ్యవసాయాధికారి చంద్రదీపక్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ పెద్ద జయంతికి ఏర్పాట్లు చేయాలి

- 30 నుంచి జూన్ ఒకటి వరకు ఉత్సవాలు నిర్వహించాలి
- అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలి
- అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర, పక్కన ఇతర శాఖల అధికారులు

జగిత్యాల, మే 27: కొండగట్టులో ఈనెల 30 నుంచి జూన్ ఒకటో తేదీ వరకు హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం ఆయన హనుమాన్ పెద్ద జయంత్యుత్సవాల నిర్వహణ, ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర మాట్లాడుతూ, ఈ నెల 29లోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని సూచించారు. సుమారు లక్షన్నర మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలన్నారు. మంగళవారం భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉదయం 4.30 గంటల నుంచే స్వామి వారిని దర్శనం చేసుకునే సౌకర్యాం కల్పిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, జడ్పీ సీఈవో రఘువరన్, డీఎస్పీ రఘు చందన్, కొండగట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, కలెక్టరేట్ ఏవో హన్మంత రావు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

ధర్మపురి, మే 27: ధర్మపురి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 25 గ్రామాల్లో రూ. 4.33 కోట్లతో వివిధ రకాల పనులు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. పది బృందాలతో కూడిన డీఆర్‌పీలు, ఎస్ఆర్‌పీలు, వీఎస్‌లు గ్రామాల్లో చేపట్టిన పనులను ఇది వరకే పరిశీలించారు. ఆయా గ్రామాల వారీగా చేపట్టిన పనుల వివరాలను సామాజిక తనిఖీ బృందం సభ్యులు చదివి వినిపించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీవో మదన్ మోహన్, ఎంపీడీవో రవీందర్, డీవీవో చిన్నయ్య, ఆదపపు డీవీవో దేవేందర్‌రెడ్డి, ఎస్ఆర్‌పీ సురేందర్‌బాబు, ఏపీవో సుజన్, టెక్నికల్ అసిస్టెంట్లు రాజు, గంగజల, రంజిత్, సీవోలు సాయిరాం, రవీందర్, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్రసహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని నెహ్రూకు నివాళి

మెట్‌పల్లి, మే 27: మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి లింగం, రజాక్, భరత్, రమేశ్, వెంకటేశ్, హెల్లేశ్, సంతోష్, చరణ్‌సింగ్, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మున్నూరుకాపు సంఘం సభ్యులు

సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

జగిత్యాల, మే 27: మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వొడ్నాల రాజశేఖర్, చిట్ల రమణ ఎన్నికైన సందర్భంగా విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆయన నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అలాగే, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్‌ను కలిశారు. కార్యక్రమంలో మున్నూరుకాపు కులబాంధవులు రాచకొండ శ్రీరాములు, సొళ్ల భీమన్న, తీగల వెంకన్న, జున్ను రాజేందర్, సతన్న, గోపు రాజారెడ్డి, కోల శ్రీనివాస్, మహేశ్, లైశెట్టి వెంకన్న, తాడెపు రమణ, బండారి విజయ్, సంగి శేఖర్, బాస మహేశ్, శీలం సురేందర్, శీలం ప్రవీణ్, పుప్పాల గంగాధర్, అత్తినేని నరేశ్, పులిశెట్టి నారాయణ, ఆరె మల్లేశం, మార్గం నరేశ్, రాజ్‌కుమార్, బైన మహేశ్, లైశెట్టి శంకర్, వొజ్జల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధ్యాపకుల ప్రచారం

సారంగాపూర్, మే 27: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధ్యాపకులు సోమవారం పలు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లా నోడల్ అధికారి నారాయణ, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వేణు ఆదేశాల మేరకు అధ్యాపకులు రేచపల్లి, లచ్చనాయక్ తండా, కొత్తపల్లి గ్రామాల్లో పదో తరగతి పూర్తయిన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులను కళాశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు, రాజేందర్, సతీశ్, రాజ్‌కుమార్, రాజు, వెంకటేశ్వర్లు, సుజాత, సౌజన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రేచపల్లిలో విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధ్యాపకులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-AII

CHANGE OF NAME
★ I, KATTEKOLA ANJAIAH, S/o KATTEKOLA MALLAIAH H.No. 1-16, Vill: SULTHANPUR, Mdl: ELIGAID, Dist: PEDDAPALLY, TS. changed my Name as ANGIENEE KUMAAR KATTEKOLA S/o KATTEKOLA MALLAIAH.
NTK-311247

CHANGE OF NAME
★ Saini Divya, D/o Nagaiah (before marriage) H.No. 5-48, V/o Gouskulapally, Mudapally, Chandurthi mandal, Rajanna Sircilla Dist. my name was changed as Marripally Divya W/o Sathish (after marriage)
NTK-311486

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

విద్యార్థులకు కలెక్టర్ అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మే 27: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిలకలూరిపేట పల్నాడు జిల్లాలో నిర్వహించిన నృత్య పోటీల్లో జిల్లా కేంద్రంలోని శ్రీ మేదిని లలిత కళా క్షేత్రం విద్యార్థులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. విద్యార్థులను సోమవారం కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అభినందించారు.

భీమన్న దేవుడికి ప్రత్యేక పూజలు

సారంగాపూర్, మే 27: బీర్‌పూర్ మండలం మంగెళలోని గోండుగూడెంలో ఆదివాసీలు సోమవారం భీమన్న దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి నుంచి తెచ్చిన గంగా జలాలతో ఆలయాన్ని శుభ్రం చేశారు. మాజీ సర్పంచ్ చుంచు శారద-నరేందర్, పెంద్రం జలపతి, అర్క భీమ్, పెంద్రం సీతారాం, పుర్క రాంచంద్రం, భీంరావు, రాంబాబు, శ్రీనివాస్, మానుకు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్

మల్యాల, మే 27: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సరిపడా జనుము, జీలుగ విత్తనాలు పంపిణీ చేయడం లేదని పేర్కొన్నారు. వానకాలం సీజన్‌లో రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జగిత్యాల కలెక్టరేట్, మే 27: జూలై ఒకటి నుంచి అమలులోకి రానున్న క్రిమినల్ కొత్త చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన పెంచుకోవాలని అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో క్రిమినల్ కొత్త చట్టాలపై పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సక్ష్యాదినయం-2023 చట్టాలు జూలై ఒకటి నుంచి అమలులోకి వస్తున్నందున ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

ఈదురుగాలులకు రహదారిపై పడిన చెట్టు

మారుతీనగర్, మే 27: మెట్‌పల్లి పట్టణ శివారులోని ఆత్మకూరు గ్రామానికి వెళ్లే రహదారిపై సోమవారం ఉదయం వీచిన ఈదురు గాలులకు చెట్టు విరిగి రోడ్డుపై పడింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గ్రామస్తులు చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

కూలి డబ్బుల కోసం ఉపాధి హామీ కూలీల నిరసన

మల్లాపూర్, మే 27: మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనీకి చెందిన సుమారు 70 మంది ఉపాధి హామీ కూలీలు సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కూలి డబ్బులు చెల్లించాలని ఆందోళన చేపట్టారు. కూలి డబ్బులు ఎందుకు బ్యాంక్ ఖాతాల్లో ఎందుకు జమ చేయడం లేదని ఏపీవో సతీశ్‌ను నిలదీశారు. కాగా, ఈ విషయమై ఏపీవో సతీశ్‌ను వివరణ కోరగా కూలీలు చేసిన పనుల వివరాలను సమగ్రంగా ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, కొన్ని సాంకేతిక పరమైన కారణాలతో కొంత మంది కూలీలకు కూలి డబ్బుల చెల్లింపులో కొంత జాప్యం జరిగినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరించి కూలీల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని చెప్పారు.

రాయితీపై జనుము, జీలుగ విత్తనాలు

మెట్‌పల్లి రూరల్, మే 27: మెట్‌పల్లి మండల రైతులకు రాయితీపై జనుము, జీలుగ విత్తనాలు అందజేస్తామని ఏవో షాహిద్ అలీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమున్న రైతులు పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులతో డీసీఎంఎస్, ఆగ్రోస్ కేంద్రాలకు వెళ్లి విత్తనాలు తీసుకెళ్లాలని సూచించారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్‌గా శంకర్

జగిత్యాల రూరల్, మే 27: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్‌గా జవాజి శంకర్‌ను నియమిస్తూ ఉమ్మడి జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి సోమవారం నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, జుట్టు శంకర్, మరాటి గంగారెడ్డి, మెరుగు గంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

మాట్లాడుతున్న లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి

మల్యాల, మే 27: మండల కేంద్రంలోని రైతువేదికలో ఉద్యానవన, వ్యవసాయ శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో సదస్సు మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలాల రైతులకు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ సీఈవో సిద్ధాంత్ లోహియా, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ప్రతాప్‌సింగ్, జిల్లా వ్యవసాయాధికారి వాణి, ఉద్యానవన శాఖ మండలాధికారి శ్యాంప్రసాద్, ఏవో చంద్రదీపక్, లోహియా ఎడిబుల్ కంపెనీ ఉద్యోగులు రంగనాయకులు, విజయ్ భరత్, ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ డిప్యూటీ సీఈవో సేవలు అభినందనీయం

కోరుట్ల, మే 27: జడ్పీ డిప్యూటీ సీఈవో దొంతుల వరదరాజన్ విధి నిర్వహణలో అంకితభావంతో పని చేశారని పలువురు వక్తలు కొనియాడారు. ఈనెల 31న పదవీ విరమణ చేయనున్న డిప్యూటీ సీఈవోకు స్థానిక ఓ గార్డెన్‌లో సోమవారం అధికారులు, బంధుమిత్రులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటి సీఈవో దంపతులను శాలువాలు, పూలమాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో గౌతంరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ లక్ష్మీనారాయణ, లీడ్ బ్యాంక్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకట్ రెడ్డి, బీసీడబ్ల్యూవో సాయిబాబా, అడిషనల్ పీడీ మదన్ మోహన్, ఏపీడీ శివాజీ, మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ దినేశ్, సీపీవో రాజారాం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మెట్‌పల్లి, మే 27: పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో 2007-10 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదివిన విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. గురువులను ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, పీడీ ఆల్ రౌండర్ గంగాధర్, సత్యనారాయణ, నవీన్, శేఖర్, రమేశ్, రాకేశ్ పాల్గొన్నారు.

పెగడపల్లి, మే 27: పెగడపల్లి జడ్పీ పాఠశాలలో 2009-10 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. విద్యా బుద్ధులు చెప్పిన గురువులు కిషన్‌రావు, తదితరులను ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. పాఠశాల పూర్వ విద్యార్థి అలువాల గణేశ్ టీఎస్ ఈసెట్‌లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించగా, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం హన్మాండ్లు, అంజారెడ్డి, ఉపాధ్యాయులు తాడూరి హరిప్రసాద్, లక్ష్మీనారాయణ, సుగుణాకర్, రవి, కాశీపతి, గుండయ్య, నర్సింహారెడ్డి, రమణాచారి, నర్సయ్య, ప్రవీణ్, మాధవి పాల్గొన్నారు.

మెట్‌పల్లి: వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

బీరన్న పట్నాలు

పెగడపల్లి, మే 27: పెగడపల్లి మండలం రాంభద్రునిపల్లి గ్రామంలో సోమవారం బీరప్ప పట్నాలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, గొల్లకురుమలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ

సారంగాపూర్, మే 27: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం ఎంతవో భీమయ్య ఉచితంగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎమ్మార్పీలు పాల్గొన్నారు.

బేటీ బచావో-బేటీపడావో కార్యక్రమంపై అవగాహన

సారంగాపూర్, మే 27: మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో సోమవారం జిల్లా మహిళా సాధికారత బృందం ఆధ్వర్యంలో మహిళలకు బేటీబచావో-బేటీపడావో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సభ్యులు గౌతమి, హిమాశ్రీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో క్రీడాకారిణి ప్రతిభ

జగిత్యాల, మే 27: బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి శృతి కరాటేలో ప్రతిభ చూపి కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ, కరాటే చీఫ్ ఎగ్జామినర్ వసంత్ కుమార్ చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్, సర్టిఫికెట్ అందుకుంది. శృతిని కోచ్, కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మర్రి పెల్లి శ్రీనివాస్, కరాటే మాస్టర్లు లింగయ్య, కాంతారావు, నరేశ్, సంతోష్, రాము అభినందించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మల్యాల, మే 27: గుడిపేట గ్రామ శివారులో పేకాడుతున్న ఆరుగురిని సోమవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు. రూ. 5,100 స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

డీఎంహెచ్‌వోపై కేసు ఎత్తివేయాలి

జగిత్యాల అర్బన్, మే 27: డీఎంహెచ్‌వో పుప్పాల శ్రీధర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎత్తివేయాలని వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు వినతి పత్రం ఇచ్చారు.

ఆర్థిక సాయం

మల్లాపూర్, మే 27: మొగిలిపేట గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రులు రూ. 28 వేలు శ్రీనివాస్ పిల్లల పేరిట బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత బాండ్ పేపర్‌ను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు శ్రీనివాస్, రెడ్డి, మోసిన్, నిజాం, రమేశ్, సంజీవ్, సహదేవ్, నాగరాజు, రవీందర్ పాల్గొన్నారు.

పెద్దమ్మ పట్నాలకు మాజీ మంత్రి హాజరు

వేడుకల్లో ముదిరాజ్ కులస్తులతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, మే 27: మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మ పట్నాలు నిర్వహిస్తుండగా, సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండలాధ్యక్షుడు జలందర్, పట్టణాధ్యక్షుడు మల్లయ్య, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరన్ రావు, జడ్పీటీసీ జలందర్, ఎంపీపీ శంకరయ్య, వైస్ ఎంపీపీ సత్తయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, మండ